# "కాంతా కనకాలు"

శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ

౧

జీవిత మంటే—యింత 'నెయ్యి జీడిపప్పు ద్రాక్ష కిస్మిస్ పండ్లు' తో పోసి చేసిన 'హల్వా, లడ్డూ, మైసూరుపాక్, పకోడీ' ల్లా 'హాట్ హాట్ స్వీట్ స్వీట్' మనిపించకపోయినా, ఏదో రెండు వేళ్లా నోట్లోకి యథేచ్ఛగా వెళ్లగలవనీ, బంగారు చెంగావిపట్టురవసెల్లాలు కట్టలేకపోయినా మానాభిమానాలను కప్పుకోవచ్చనీ, మేడలు మిద్దెలు దర్జాలు వెలిగించలేకపోయినా అలసి ఆయాసంతో యింటికి చేరుకొని, అర్ధకప్పు కాఫీతో అర్థణా సిగరెట్టుతో స్వర్గాల్ని వాటి నీడల్నైనా కనవచ్చని అనుకుంటూ గడిపే రోజులు వెళ్లినై.

కనీసం జీవితమనేది పూలపాన్పే గానక్కర్లేదు, యిసుకతిన్నె ప్రాయంగానైనా వుండనీయవయ్యా భగవంతుడా అని వేడుకుంటూన్నకొద్దీ ఆయన మరీ బిగిసిపోతున్నాడు. ఆస్తి చూసుకొని పట్నాలు చేరి ఆ చదువుకోసం ఆస్తి హారతికర్పూరం కాగా, పట్నాల్ని వదలలేక కడుపు చేతబుచ్చుకుని యీడ్వలేక సంసారాల్ని యీడుస్తూ ఎటు తిరిగినా జీవితాల్లో చీకటిలా దారిద్ర్యం అనారోగ్యం ముసురుకోగా — తరుణవయస్సులో కన్న కలలూ, చేద్దామనుకున్న పనులూ ఆశయాలూ—ఒక్కొటొక్కటే వదలి వెళ్ళిపోగా తనలోకి తాను చూసుకుంటే ఏం మిగల్తుంది? ధర్మారావుకి?

ఏదో చదువుకుంటున్నాడు; బుద్ధిమంతుడు; ఆస్తి వుంది అని పారబడి ఓ ఆసామీ పధ్నాలుగువందలు పోసి కన్నెచెర విడిపించుకున్నాడు. తన్ను నమ్మి చిన్న వయస్సులో అన్నికోర్కెలకూ మొహం వాచి తనతో కాపురం చేస్తూన్న పరిహారెళ్ల కస్తూరి, ఆ పిల్లకూడా పదరారేళ్ళకే పాతికేళ్ళ సంసారం చేసి రాటుదేరిన మనిషిలా మారిపోయింది. ముఖంలో ఆ లావణ్యం కూడా అంతర్హితమై కస్తూరి యింక కొద్ది కాలంలో కావడిబద్దలా వంగిపోవచ్చు. ప్రస్తుతానికి ఆకర్షణీయంగా వుందని అనుకోవచ్చు. ఆపిల్లకో సంతానంకూడా. ఇవి గాకుండా ఎదుగూ బొదుగూ లేని ఓ గుమాస్తా ఉద్యోగం. కష్టపడి సంపాదించుకున్నప్పటికీ ఎక్కువగా జీవితంలో ఉపకరించని బియ్యేడిగ్రీ — చివరకు చూసుకుంటే అన్ని శ్రమలకూ సహించి యెక్కువ సుఖాల్ని కోరకుండా వున్న 'ఒకంటి కంకాళం — యివే మిగిలాయి. అడుగులో అంసపాదు.

ప్రతీదీ, ఒక్కటేమిటి అన్నీ తలపెట్టిన పనల్లా చెడికూర్చుంది. సరే, కాలం ఎదురు తిరుగుతోంది.

రోజులు మనవి కావనుకున్నాడు ధర్మారావు. పెద్దకోరిక లేవీ, అతడు పెట్టుకోలేదే? చదువుకున్నందువల్ల పొలం, పుట్రా అమ్ముకుని గ్రామాల్లో నిలవదొక్కుకొని వుండలేకపోయాడు.

రంగాపురంలో కొద్దిగా — అంటే వుండటానికో యిల్లు — చిన్న మామిడితోట— ఏదో నాలుగైదెకరాల మాగాణీ వుండొచ్చు. ఎకరంతర్వాత ఎకరం చొప్పున ఐదెకరాల ఆస్తి హరించుకుపోయినతర్వాత మిగిలినది యిది.

ఈ ఆస్తి సీతారామయ్య చూస్తూ వుంటాడు. ఈ అన్నదమ్ములకు పిత్రార్జితం వుందనుకుంటే వుంది. లేదనుకుంటే లేదు. నా వాటా నాకు పంచియిమ్మని ధర్మారావు అడిగినది లేదు. తమ్ముడూ యిది నీ వంతు సిస్తు; ఇంత నేను వాడుకున్నానని యివ్వబోతే 'ఉంచు అన్నయ్యా. పిల్లలకేమన్నా చేయించు. వాళ్లు కాపురాలకు వెళ్లిపోతారు. నే నేదో యిస్తోకుపాజేగా, నా కష్టం నేను ఎల్లాగో పడతాను.' అంటూ వచ్చాడు ధర్మారావు.

ఈ ఏడు సీతారామయ్య ధర్మారావుకిలా జాబు వ్రాశాడు. 'చిన్నవాడు ఫిఫ్త్‌ఫారం దాటుతాడు. వాడి చదువు ఏమాత్రం బాగులేదు. అక్కడ పట్నంలో పరీక్షకు తెల్లాగున్నరయ్యా తెలియబరుస్తే పైవకి కొంచెం నిఘావుంచి ఎక్కడైనా దగ్గరుంచి కనుక్కుంటూ వుంటేనేగాని కాంతారావు పరీక్ష దాటించడు. ఆలోచించుకుని వ్రాయి', అని.

ధర్మారావు మూడురోజులు జేబులో వుత్తరం పెట్టుకొని తిరిగాడు ఉంకో మనిషీ ఎక్కితే పడవ మునక్కుండా వుంటుందా అన్న ఆలోచనతో. ఇటు కస్తూరివంక చూస్తే పట్టుమని ఇరువైయేళ్లయినా నిండని మనిషి. యీసురో మని నీరసంగా తెవుల్చుకొస్తోంది కాలాన్ని. కానైతే కాంతారావు చేతికందిన కుర్రాడు; కాస్త వీథిలో వస్తు వింట్లోకి రావచ్చు. ప్రతీదీ తనే చూసుకోనక్కర్లేదు. అడపాతడపా కాంతారావుధర్మాన అప్పగారు శేషమ్మ కాస్త ఆసరాపడచ్చు. ఎందువల్లనంటే శేషమ్మ తన మరిదికూతుర్ని పెంచుతోంది. ఆ పిల్లను కాంతారావుకివ్వటం విషయంలో ఆమె చాలా అపేక్షయంతో ఏది కావాలన్నా చూస్తుంది. ప్రస్తుతం యీ రెండు జీవాలకు ఎప్పటికైనా దొరికే అండ ఆదొక్కటే. ఆవిడభర్త వుంటే పరిస్థితు లెట్లా మారేవో గాని ధర్మారావు కూడా ఆవిడమీద ఆశ పెట్టుకున్నాడు.

ఆశ అనేది మనుష్యుడ్ని ముక్కుట్టుకు ఆడిస్తుంది. చీకట్లో లేస్తూ పడుతూ తప్పుతూ దోవలో నడుస్తున్న బాటసారికైతేం దూరాన వెలిగే దీపాల్లా కనుపించే కొరివి దయ్యాలను నమ్మి ఏదో ఆశ్రయమున్నదనుకున్నట్లుగా 'ఏదో వుంది' అది దొరుకుతుంది, ఫరవాలేదు' అని ఆశ నీడను కమ్మగా నిద్రపోతాడు మనిషి.

ధర్మారావు సరే పంపమని సమాధానం వ్రాశాడు.

కస్తూరి కేమీ తెలియదు. కాని యథాలాపంగా అంది.

'ఈ ఏడు మామిడికాయన్నది మహామండిపోతుంది. మన తోటలో కాయ దింపినపుడు ఓ రెండువందలు వుప్పులో పడేసి వుంచమని రాయండి. ఆవకాయ కెంత? మనకు యాభై కాయ కొనుక్కుంటే ఎక్కితక్కును.!' అని.

ధర్మారావు విసుక్కున్నాడు.! 'అవతల కుర్రవాడ్ని పంపమని వ్రాస్తూ యీ వార్త కూడా ఎందుకు? అందులో వాళ్లు ఏమన్నా పెడర్థాలు లాగుతారు' అన్నాడు.

'ఏ కుర్రాడు ?' అంది కస్తూరి ఆశ్చర్యంగా.

'కాంతారావు చదువుకోడానికి వస్తున్నాడు. ఇక్కడ స్కూల్లో చేరుతాడట.' అని ఆమెముఖంలోకి చూశాడు.

కస్తూరి నిదానంగా తల పైకెత్తి 'రమ్మనమని వ్రాయండి ఐతే' అంది. ధర్మారావు ఏకాయెకి భోంచేసి ఆఫీసు కెళ్ళాడు. మునుపట్లా ఎండలు లేవు.

అభిషేకముఖలక్ష్మని తాకి నిగనిగలు తీరుతున్న సౌరునన్నా గమనించకుండా, చేతిలోని నీళ్ల సందిపుచ్చుకుని కాళ్లు కడుక్కుని వచ్చి కుర్చీలో జారిగిలబడ్డాడు. దుమ్ములో పొర్లివచ్చిన పసివాడు కుర్చీ తలవైపున తిరాడుతున్న తండ్రిచొక్కా కొసలతో ఆడుకొంటూ మధ్యమధ్యన తన భాషలో 'తాయ్ తాయ్ – తా...తా...నా...నా...నా' అని చేతుల్తో తడ్తూ అక్కడ తిష్టవేసి ఏ ప్రాతపనన్నా చూసుకోవటానికి వలనుపడదు.

అక్కడే సమాధిలో పడినట్లు కూర్చుండిపోయాడు ఏదో ఆలోచిస్తూ ధర్మారావు. పసివాడు భయం లేకుండా చీకట్లో 'తాయ్—తాయ్‌నా...నా...నా' అని దీర్ఘాలు తీస్తూనే వున్నాడు.

అప్రయత్నంగా బిడ్డవంక ఆ తండ్రి చూశాడు. నిజానికి కా పసికూన ఆ చీకట్లో



సాధారణంగా కొద్ది మార్పులతో అదే ప్రశ్న ప్రశ్నాపత్రంలో తిరగవేసి అడుగబడినట్టుగా క్రొత్త అనిపిస్తున్నాయి యీ కాలంలోని మార్పులు– ఎండకి ఎండలూ అంతే. వానకి వానలూ అంతే.

కోటు వంకీన తగిల్చి చొక్కా విప్పుతూ ఎదురుగుండా దుమ్ములో ఆడుకొంటున్న పసివాడ్ని రెక్క బుచ్చుకుని యీడ్చుకొస్తున్న కస్తూరి నుద్దేశించి –

'వాడు రాలేదూ ?' అని నీరసంగా ఉచ్చరించాడు.

'రేపు వస్తాడనుకుంటూ. ఇదుగో ఎక్కడకి వెళ్లకండి; వంట ఐపోవచ్చింది మళ్ళీ.' అంటూండగా సాయంకాలపు లేతఎండ కేరింతాలు కొడ్తున్నాడు. ధర్మారావు కూర్చున్నచోట ఎడమవైపు నో అలమారు– వెనుకతట్టు నో కుర్చీ పట్టె– ఎడంలో కిటికీ– వాటి తలుపులు తెరవడానికి వీల్లేకుండా అప్పుడప్పుడు ధర్మారావు చదివే పుస్తకాలు – చదివి పారేసిన పాతపత్రికలు కొన్ని గుట్టగా పేరుకొనున్నాయి. అక్కడే చిందరవందరగా ఆఫీసుఫైళ్లు నుంచుతాడు ధర్మారావు. ఆ ప్రక్కనే బట్టలపంకీన మాసిన దుస్తులు వేలాడుతూండటంవలన ఆ ప్రదేశంలో సూర్యాస్తమయం గంటన్నర కవుతుం దనగా చీకటి పడిపోతుంది. ప్రొద్దుట ఎండ బాగా మూరెడు నుంచీ బారెడువరకూ సాగినతర్వాతగాని ఎక్కడా కనుపించటం లేదు. ధర్మారావు మనస్సులోని చీకట్నికూడా తరుమగలిగేటంత శక్తివంతమై మిలమిల లాడుతున్నాయి వాడి కళ్లు. 'తాయ్ తాలేదురా.' అంటూ ఒకచేత్తో చెమ్మగిలిన కళ్ల నద్దుకుని వాడ్ని ఎత్తి ఎదురురొమ్ములమీద కూర్చోపెట్టుకున్నాడు.

'కానీ యివ్వనా–నానీ' అంటూండగా వాడు అరిచేత్తో తండ్రిజంధ్యాన్ని లాగుతూ పెనవేస్తూ మహదానందకేళిలో మున్నడయాడు. వాడికి కానీల మారకపు విలువ తెలీదు. చాలసేపటివరకూ కస్తూరి వాకట్లోకి వ్రాలి చూడలేదు. ధర్మారావుకూడా దీపం మాట చెప్ప మరిచాడు. రోడ్డుమీద గాలి

కొంతదమ్మని అప్పుడప్పుడు; రివ్వురివ్వుమంటూ లోపలకు విసుర్తోంది.

హటాత్తుగా కస్తూరి దీపం వెలిగించుకొచ్చి తీగను వ్రేలాడేస్తూ 'లేవరా అన్నాని' కంటూ, చెమ్మగిలిన భర్తకళ్లను చూసి ఆశ్చర్యపోయింది. ధర్మారావు ముఖాన్ని మరుగుపరుస్తూ 'వస్తున్నా పద' అని కుర్రవాడ్ని ఒళ్లోంచి దించాడు.

ఒక్కమాటు చూడటంతో భర్తముఖకళవళికలోని మార్పులకు ధర్మారావు ఖిన్నవదనుడు కావటానికి గల అర్థం బోధపడలేదు. ఏమీ అవగాహన కాలేదు. వంటయింట్లో దీపంమీద నేతిగిన్నె వెచ్చబెడుతూ కలుపుకున్న పదార్థంలోకి నేతివడ్డన కొంచెమాలస్యం కాగా భయపడుతూ భర్తవంక చూసింది. అతను మామూలు పరిస్థితులలో యీఆలస్యానికి చిరాకుపడేవాడు. ఇవ్వాళ కస్తూరి నేమీ అనకుండా 'వాడ్నిల్లాగివ్వు' అని చంటివాడ్ని ప్రక్కన కూర్చోబెట్టుకుని నాలుగు ముద్దలు తినిపిస్తూ-

'నువ్వు పెట్టుకున్నావు కావే'మని కస్తూరివంక చూశాడు.

'ముందు మీరు తినండి' అన్నది నమ్రతతో.

'ఊహుఁ' అని మజ్జిగ కల్పుకుని లేచి చేయి గడుక్కొని చొక్కా వేసుకుంటూ 'వెళ్లివస్తా - తలుపేసుగో' అంటూ చెప్పులలోకి కాళ్లు దూర్చి జోళ్లు టకటకలాడించాడు.

కస్తూరి విస్తరిదగ్గరనుంచి లేచి అంటచేత్తో వచ్చి భర్తకేసి చూస్తూ నిలబడిపోయింది. ధర్మారావు గుమ్మందాటుతూ కస్తూరిలోకి చూశాడు. ఆవిడకళ్లు బేలగా జాలిగా వెన్నాడుతున్నై. 'తలుపేసుకో'మని చెప్పి చరచరా దిగి వెళ్లిపోయాడు చీకట్లోకి.

తిరిగి వచ్చి విస్తరిముందు కూర్చున్నదే గాని ఒక్క మెతుకుకూడా పోలేదు లోపలికి. పదార్థాల్ని మూతబెట్టి వంటయిల్లు కడిగి నేలమీద నిద్రతీస్తూన్న చంటివాడ్ని ప్రక్కలో బెట్టుకొని ఆలోచిస్తూ పరుండిపోయింది.

ధర్మారావు అన్యమనస్కుడై యుంటమే గాకుండా కంట తడిపెట్టుకున్నాడు. అన్నంకూడా కలిపి వెళ్లిపోయాడు. తనీరోజు ఏదన్నా తప్పు పని చేసిందా? పరిపరి విధాల పోయింది మనస్సు. కస్తూరిఅల్లిన ఏ కుచ్చుల్లోనూ ధర్మారావు వ్యాకులతకు సరియైన కారణం చిక్కలేదు. మగవాళ్లు వున్నట్లుండి యిలా ఎందుకు మారిపోతారో... ఏదన్నా తమను కలచివేస్తూన్న సంగతు లుంటే ఎందుకు ఆడవాళ్లకు చెప్పకుండా లోపలల్లోపల్నే కుమిలిపోతారో కస్తూరికి ఎంత గింజుకున్నా అవగతం కాలేదు. అందరు మగవాళ్లూ యింతేనా? యిట్లా యింత నిర్దయగా తమ కష్టసుఖాల్ని తామే లోలోపల దాచుకుంటూ విలువలేని తృప్తుల్ని జుర్రుకుంటూ వుంటారా?

ఆడది తన మనస్సుని తేలిగ్గా పాదరసంలా మగవాడివైపుకు పోనియ్యదు. ఒకమాటు ఏకారణంవల్లనైతే నేమి, ఆ మనస్సు ద్రవించిందా అది కట్ట తిరుగకుండా పొర్లి ప్రవహిస్తూనే వుంటుంది. తిరిగి వెనక్కు మళ్లట మనేది వుండనే వుండదు. మగవాడు ఆ మనస్సు తనవైపు మళ్లించుకోవటం కోసమే విశ్వప్రయత్నం చేస్తాడు. అందాకా 'నువ్వు నా భాగ్యరాశివి. భువనైకమోహినీ! జగదేకసుందరీ! మధురహాసినీ! కురంగాక్షీ - మదగజయానా' అని ఏవో కూస్తాడు. ఒక్కమాటు తనవైపు మళ్లినతరువాత ఏమైపోతాయో యీ ప్రేమలు పేరులు. ఎవ్వరికీ తెలియదు. మళ్ళీ అంతా మామూలు ఐపోతుంది.

రాత్రిపూట చెప్పకుండా యింట్లోంచి బయటకు నడచిన భర్తను ఎన్ని అనుమానాస్పదమైన కోణాల్లోంచి భార్య చూడగలదో అన్నివైపులనుంచీ చూసింది కస్తూరి.

ధర్మారావు యిల్లు చేరుకునేసరికి తాలూకాఫీసులో ఒంటిగంట తామ్మని ఒక్క దెబ్బతో బలంగా చీకటిని మొత్తింది. ధర్మారావు చొక్కా విప్పుతూ దీపం వొత్తి కొంచెం పెద్దది చేసి 'బయట వెయ్యి పక్కలు. లోపల ఉక్కగా వుంది' అంటూ కస్తూరికేసి చూశాడు.

కస్తూరి బొటబొటా కార్చేస్తోంది కన్నీరు. పొడుగుచేతుల చొక్కా కప్పుతో నవ్వుతూ వెన్నుమీద గట్టిగా మోదాడు. కొంచెం దగ్గరగా వెళ్లి కస్తూరి చుబుకాన్ని వ్రేలితో మీటుతూ 'ఎందుకేఁ; ఆ పిచ్చి ఏడుపు. దడుసుకున్నావా? విభూతి మంత్రిచేదా— ఏది. ఉ: ప్పు' మని కళ్లలోకి వూదాడు.

కస్తూరి నిలబడిపోయి మూతి బిగించుకున్నదై కదల్లేదు. ధర్మారావు తన ప్రక్క చుట్టుకుని విలాసంగా అరుగుమీదకు పోయి పర్చుకుని కూర్చున్నాడు.

కస్తూరి 'ఏమిటా ఉద్ధరింపు?' అన్నట్లు చూసింది వెళ్తూన్న భర్తను. కాస్సేపటికతను—

'కప్పుగోవడానికి ఖద్దరుకండువా యియ్యి' అని అరిచాడు. లోపల కిమిన్నాస్తి—సమాధానం లేదు.

'కస్తూరీ!' అని లాలనగా పిలిచాడు.

'ఆఁ' అంటూ సన్నగా లోపల్నుంచి ధ్వని.

'ఖద్దరుకండువా?' అని మళ్ళీ ప్రశ్న.

'చంటివాడి ప్రక్కలోకి వెళ్లిపోయింది' అని లోపల్నుంచి.

'మరి నా గతేం కానూ' రసధ్వనియుక్తమైన సందేశం.

'ప్రక్కదుప్పటే తీసి కప్పుకోండి.' అని ఆజ్ఞ.

'పోనీ నీ చీర ఏదన్నా యివ్వు.' అని బ్రతిమాలుకోవటం.

ఆమె 'ఛీ! ఎంత సిగ్గులేని మనుష్యులు?' అని కసరటం.

'కొంతసేపటికి చలివేస్తుంది.' అని స్వగతం. లోపల్నుంచి సమాధానం నిల్.

మౌనంగా పదిక్షణాలు శాంతి ఆవరించింది ఆలోకాన్ని. ఆకాశంలో నక్షత్రాలు చంద్రుడిచుట్టూ కాపలా కాస్తున్నై.

ధర్మారావు వూరుకున్నాడు. మళ్ళీ కాస్సేపాగి,

'తలుపులు తీసున్నాయి. దొంగలు జొరబడగల్రు.'

'మీరు గుమ్మంలో అడ్డంగా పడుకున్నారుగా.'

'నన్నొకవేళ పొడిచేసి లాగిపారేస్తే..'

కస్తూరి నెమ్మదిగా 'చంటివాడు ఒంటరిగా పడుకున్నాడు. వొస్తే వాడు మేలుకుంటూ...'

'పోనీలే...యిల్లా రా కొంచం వీపు దురదగా వుంది'.

## ౨

కస్తూరిగనుక తట్టి మెలకువ తెప్పించకపోయినట్లైతే సూర్యకరసంతప్తప్రధానాంగుడై త్వరతోడఁ బరువెత్తి వంటింట్లోకి దూకాల్సి వచ్చేది. ఐనా అతను కాలకృత్యాల్ని పూర్తిచేసుకుని కాగితాల ముందు కూర్చునేసరికి తొమ్మిదికి పైబడింది. లోపల కాళ్లు చేతులు విరుచుకుంటూ

అదరాబాదరా ఆఫీసుకంట చేయటంలో కస్తూరి మన్నురాలై వుంది. పిల్లవాడు వంట యింట్లో గూర్చుని పోపుల డబ్బాలోని యింగువ పిసుగుతూ ఆడుకుంటున్నాడు. ధర్మారావు కొన్ని కాగితాలమీద బరకటం పూర్తిచేసినమీదట యింగువవాసన వస్తున్నదేమని లోపలకు తొంగిచూసాడు.

'ఒక్క మాటుగూడా తీసుకోరాయిరి. ఏం చెయ్యను ?'

అంటూ పిల్లవాడివీపుమీద ఒక్కటి పెట్టి వాడ్ని యీడ్చుకొచ్చి సావట్లో కుదేసింది. వాడు పెద్దపెట్టున బ్రహ్మాండం బ్రద్దలయ్యేలా అరుస్తున్నాడు.

ధర్మారావు 'అబ్బబ్బా' అంటూ కాగితాల్ని కట్టి ప్రక్కనవుంచి పిల్లవాడ్ని ఎత్తుకుని వీధిలోకి తీసుగెళ్లి ఆడిస్తూ అరుగుమీద నుంచున్నాడు.

చిన్నచిన్న వాగులన్నీ సెలయేటిలో కలసినట్లు అన్ని ప్రక్కరోడ్లమీది జనమూ మెయినురోడ్డుమీదికే ప్రాకుతున్నారు. వీధుల్లో పాలవాళ్లూ కూరలవాళ్లూ సన్నగిలిపోగా కళాశాలవిద్యార్థినీవిద్యార్థులు తదితరోద్యోగులు బాట నాక్రమించుకోగా ఒక ప్రవాహం సాగిపోతున్నది. మార్కెటునుంచి కూరలు తెచ్చుకునే సామాన్యుల చేతిసంచీలు, కూలివాళ్ల నెత్తిమీది కూరల బుట్టలు, పాకశాలల్లోకి చేరి వివిధరుచ్యపదార్థాలుగా స్వరూపభేదాల్ని పొందుతున్నాయి. ఇంకా వీరు గాకుండా కోర్టులకు బ్యాంకులకు చిల్లరపనులమీద తిరిగే జనాభా లెక్కలేకుండా అక్కడా యిక్కడా సందుల్లోనూ ప్రోగయి గుంపులు గుంపులుగా ఆగుతూ మాట్లాడుతూ నటుస్తున్నారు. పంపులవద్ద ఆడవాళ్లు పక్షాలు పక్షాలుగా విడిపోయి బిందెలమీద గట్లమీద రాళ్లమీద నిల్చొని కూర్చొని వంగుని లోకాభిరామాయణాలు కజ్జాలు వాగ్వాదనలు విమర్శలు దొర్లిస్తున్నారు. రోడ్డుమీది సైకిలుగంటలు, రిక్షాముప్వలు, పోలీసు యీలలు, కారుహారన్లు ఉత్పత్తించే మిశ్రమధ్వనులు లోకస్వరంలో కలపి ఏకస్థాయిలో మనోహరంగా వినిపిస్తున్నాయి. ఇంకా వీటికి తోడుగా రేడియోగ్రామఫోనులు, అన్నిహోటళ్లలోనుంచీ లోకాన్ని వూదరగొట్టి పారేస్తున్నయ్.

తెల్లవారగట్ల పై వూళ్లనుంచి వచ్చే పాలవాళ్లు కూరలవాళ్లతో ఆరంభింపబడే యీ ప్రవాహం క్రమంగా వృద్ధిపొందుతూ పన్నెండు ఒంటిగంట వేసేసరికి మెల్లగా క్షీణించి వూరుకుంటుంది. సరిగ్గా మళ్లీ రైలుప్రయాణీకుల రాకపోకలతో బాటకు జీవం వస్తుంది. ఈ ప్రవాహం చాలా నిలకడగా మందంగా సాగిసాగి తిరిగి మూడున్నర గంటలు లగాయతూ రాత్రి రెండో ఆట వదిలేవరకూ వృద్ధిపొందుతూనే వుంటుంది.

ఇది మెయినురోడ్డు దైనికజీవితసమగ్ర ప్రవాహచరిత్ర.

ఉదయపుప్రవాహం యింక క్షీణిస్తున్నదనగా పదకొండున్నరకు రావలసిన రైలు మందంగా ఒంటిగంటకు వచ్చి నిలవటం వలన యివ్వాళ మధ్యాహ్నంకూడా రోడ్లు కళగానే వున్నాయి.

ధర్మారావు ఒక గంట పర్మిషను తీసుకుని కాంతారావుని కలుసుకోవటంకోసం స్టేషనుకు వచ్చాడు. రెండుసంవత్సరాలుగా అన్నగార్ని గాని పిల్లల్ని గాని ధర్మారావు చూచివుండలేదు. ఇప్పుడు కాంతారావు

# గతస్మృతి

శ్రీ నండూరి రామమోహనరావు

గడిచిపోయిన మధురచైత్రం
కోరకించిన మల్లె లేవీ?
మల్లికాసుమదామకీలిత
కేశబంధ సుగంధ మేదీ?

తిరిగిరాని శరన్నిశీథుల
వన్నెవన్నెల వెన్నె లేదీ?
కౌముదీపరిఫుల్లగాత్రీ
చరణ చారణ రణన మేదీ?

గతవసంతస్మృతుల మధురిమ,
విస్మృతస్వప్నాల జాడలు,
కంఠరుద్ధప్రణయగీతులు,
గుండె లోలో కలచు నేలో?

ఏ యగమ్యద్వీపమందే
హేమసౌధ ప్రాంగణానో,
నా పురాప్రణయాధిదేవత
మ్రోల నిలిచే రోజు రాదో?

వ్వగ్రామంనుంచి వస్తున్నాడంటే ఎట్లా
శరీరమంతా పులకలుగా వుంది. జననీ—
జన్మభూమిశ్చ' అనుకున్నాడు నిండుగ
ధర్మారావు స్టేషనువైపు నడుస్తున్నా వేగా
అంతసేపూ రంగాపురాన్ని గురించి
వూహల్లో తేలిపోతూనే వున్నాడు. అత
కళ్లముందు పెద్దమండువా, వంటసావిడి
యిటో గదితో తాతలు కట్టించిన యి
దొడ్లో ధాన్యము పోయించేందుకు ప్రత్యే
కంగా కట్టిన చెక్కగాదులు, అన్న
అక్కడే ఆ గాదిక్రిందే ధర్మారావు పొరు
పిల్లలతో చిన్నప్పుడు ఆడుకునేవాడు
పొరుగుపిల్లలంటే జ్ఞాపక మొచ్చింది. తనతో
ఆడుకునే శూర్పణఖ ఏ వయినట్లు? ధర్మా
రావు పెదవులమీద చిరునవ్వు అంకురించింది
గాదులక్రింద చిన్నప్పుడు బొమ్మరిల్లు కట్టు
కుని మొగుడూ పెళ్లా లాడిన శూర్పణఖ
ఎట్లా వుందో యిప్పుడు? అసలు ఆడపిల్లల
చిన్నప్పుడు తమతో ఆడుకుని తిరిగిన మొ
పిల్లలను పెద్దఅయినతరువాత పల్కరిస్తారూ
ఎక్కడా పల్కరించరు. వాళ్లు చాల
తేలిగ్గా మర్చిపోయినట్లు ప్రవర్తిస్తారు. లే
పోతే దానికి శూర్పణఖని పేరు పెట్టినపుడు
అట్లా పిలిచినపుడు నవ్వి వూరుకుంది గా
వాళ్ల అమ్మతోనన్నా చెప్పలేదేం? దా
సంగతోటి అడిగి తెలుసుకోవాలి.' ధర్మా
రావు యీ రకమైన వూహలతో స్టేషన
లోకి వచ్చి నిలుచున్నాడు. బండి యింక
రాలేదు.

'హల్లో ! ధర్మారావు.'

ధర్మారావు వెను దిరిగి చూసి 'నువా
చక్రీ - ఎన్నాళ్ళకు కనపడ్డావురా ?' అ
కౌగలించుకున్నాడు.

'ఇక్కడే వుంటున్నావా ?' చక్రి సి
రెట్టు కేసు ధర్మారావు ముఖంమీద పెట్టి
'తీసుగో బ్రదర్' అన్నాడు.

'నో ప్లీజ్, థాంక్యూ.' అని కొద్దిగ
నవ్వాడు.

చక్రి ధర్మారావువీపుమీద చరిచి,

'నువ్వు నీ ప్రిన్సిపుల్సు మార్చుకోలేవ
సుమా ! ఏవి టీ పంచె- కండువా వాలకం
నన్ను చూడు ఎంతగా మార్చివేసాను
పంథా.'

అవును నిజమే. చక్రివాలకం మునుపటి
కన్నా మరీ భిన్నంగా వుంది. మును
కొన్నాళ్లు బెంగాలీవేషం వేస్తూ వచ్చాడు
గళ్ళలాల్చీ బిళ్లగోచిపంచె - నల్లటి ము

(39-వ పేజీ చూడుడు)

## "కాంతాకనకాలు"

(19 వ పేజీ తరువాయి)

మల్ కాండల్ స్లిప్పర్లు-అద్దాల కళ్ళజోడు- తదుపరి పొందూరుఖద్దరుపంచెలు - ఖద్దరులాల్చీ అంతా స్వదేశీవ్యవహారం. తరువాత షర్లు పైజమాలు అన్నీ తెల్లటివే తొడిగేవాడు. ఇప్పుడు ఫుల్ ప్యాంట్లూ సిల్కుషర్టులమీదే నడుస్తూండటం గమనించి కొద్దిగా నవ్వి అన్నాడు ధర్మారావు.

'కొంతకాలం హిందూమహాసభ అనీ కొంతకాలం రాడికల్ డిమోక్రాట్ అనీ చాలాకాలం కాంగ్రెస్సనిపించుకుని సోషలిస్టుకూడా అయి చివరకు కమ్యూనిస్టుల్లో కలిసిపోయినట్టు...' వాక్యం పూర్తిగాకుండానే 'బాబ్బోయి! ఆ మాట గట్టిగా అనకు. ఆ పుణ్యంకాస్తా నీకు దక్కుతుంది.'

'నీ కేమిటోయ్ శ్రీ తలెత్తింది.' అని ఆగి-'పిల్లలా?' అన్నాడు ధర్మారావు.

చక్రి షాకు తిన్నవాడిలా అయి "మా ఆవిడను చూపిస్తాను రావోయ్. వెయిటింగురూములో వుంది. మా బేబీనికూడా చూద్దువుగాని" చెయ్యి బుచ్చుకుని బరబరా ప్లాటుఫారంమీద లాగటానికి సిద్ధమయాడు.

నిజానికి ధర్మారావుకు చక్రిభార్యను చూడాలని లేదు. చక్రధరరావు ధర్మారావును రెండుచేతుల్లో గట్టిగా పొదివి పట్టుకుని నడుస్తున్నాడు.

చక్రధరరావుభార్య ఆడవాళ్లవెయిటింగు రూముగుమ్మంలో నుంచుని కమలాఫలం వొలుస్తున్నదల్లా తన భర్త ప్రక్కను ఆనుకొని నడుస్తూన్న సామాన్యదుస్తుల్లో తక్కువ తరగతికి చెందిన వ్యక్తిలా కనుపిస్తూన్న ధర్మారావుని చూడగానే ఏ మనుకుందో - జోళ్లు టకటకా చప్పుడు చేసుకుంటూ లోపలకు వెళ్లిపోయింది.

ఆమెకు చక్రధరరావు పిలుపు అందినట్లు లేదు...ఆవిడ లోపల్నుంచి యివతలకు రాలేదు. కాని కిటికీలోంచి కమలాఫలం తొక్కలు గింజలు మాత్రం ధర్మారావు నుంచున్నచోటుకు కొద్ది సమీపాన వచ్చి పడ్డాయి.

'డామిట్!' అంటూ చక్రి లోపలకు వెళ్ళి, గుండ్రటిబల్లమీద తాత్కాలికంగా దిండువేసి పడుకోబెట్టబడిన పిల్ల నెత్తుకుని ధర్మారావుదగ్గరకు తీసుకొచ్చి:

'ఇదిగోనోయ్ మా కృషిఫలం ప్రస్తుతానికి బేబీ అని పిలుస్తున్నాము. ఎందుకంటే పేరువిషయంలో చిన్న క్యారత్ మా యిద్దరిమధ్యా వచ్చింది. నేను మోకానా, మా అమ్మపేరు పెట్టుకుంటా నంటుంది. నాన్నేన్ను నువ్వు మెయ్యడ మేమిటి? మా అమ్మపేరు పెట్టుకుంటా నన్నాను నేను. ఇది తెగలేదు. బారసాల చెయ్యలేదు. నువ్వే మంటావోయ్. నేను నీ సజషన్ వాల్యూ యిస్తాను.'

ధర్మారావు కొద్దిగా నవ్వి - 'ఒకఘతుం అభిప్రాయాలు మాత్రమే విని కేసు మీద తీర్పు యివ్వటం ధర్మసమ్మతం గాదురా చక్రీ!' అన్నాడు.

చక్రి మళ్లీ పిలిచాడు భార్యను. ధర్మారావు చక్రధరరావుచేతుల్లో కాళ్లూచేతులూ ఆడిస్తూన్న శిశువు నందుకొని వ్రేలితో కితకితలు పెట్టి బోసినవ్వులు నవ్విస్తున్నాడు.

ఆవిడగారు లోపల్నుంచి యివతల కూడి రాలేదు. మళ్లీ పిలుద్దా మనుకుంటూండగా- ధర్మారావు అడ్డువచ్చి వారిస్తూ— 'ఆవిడకు సిగ్గు ఎక్కువేమో—పోనీస్తూ; పిల్లను చూశానుగా.' అన్నాడు.

చక్రధరరావు చిన్నబోయి 'మరి మా బేబీకి పేరుపెట్టనంపూటో...నువ్వేతగూ తీర్చవలసినవాడివోయ్. నీవల్లే కావాలి.'

ధర్మారావుచేతిలోని పాప కెవ్వుమంటూ లంకించుకుంది. వెంటనే భుజంమీద వేసుకొని చేత్తో తడుతూ జో కొట్టాడు. చక్రధరరావు నోరు యింత చేసుకుని—

'నాకు బేబీ ఏడిస్తే చాలా చిరాగ్గా వుంటుంది. నీకు పిల్ల లేడిస్తే అయిష్టంగా వుండదూ?'

• 'ఏడిస్తే వాళ్ల కారోగ్యమోయ్,'

దూరాన రైలు వస్తూన్న జాడయింది. ధర్మారావు 'టైమెంతయిందే?' అన్నాడు. చక్రధరరావు గడియారంకేసి చూసి — 'సారీ—ఆగిపోయింద'ని లోపలకు వినిపించేలా 'రుక్కూ టైమెంతయిందీ?' అని బ్రతిమాలుతూన్నట్లుగా అడిగాడు. ముందు గాజుల చప్పుడు—పర్యవసానంగా 'ఒంటిగంట.' అని ఆవిడసమాధానం.

'ఈ బండిలో నేనా వెళ్ళటం?'

ధర్మారావు చూస్తూండగా ఇంకో సిగరెట్టు ముట్టించి పీలుస్తూ "మద్రాసు పోతున్నామోయ్. నా నెఫ్యూ పెంట్లో కొంచెం సుస్తీగా వుంది. మళ్ళీ వారం పదిరోజుల్లో వచ్చేస్తాం. నీతో సావకాశంగా చెప్పవలసిన సంగతు లున్నాయి. నాకావుగా నే నెంత మారిపోయానో —"

స్నేహితు లొకరిహృదయాల్లో కొకరు

సర్వోత్కృష్టమైన
"కానన్ దేవన్"
టీ మాత్రమే త్రాగండి
Kanan Devan Tea
KANAN DEVAN TEA
Quality Production
ఏజంటు: కర్నూలు, అనంతపురం, కడప & చిత్తూరు జిల్లాలకు
కె. ఎ. జోషి, అనంతపురం.
టోకు వ్యాపారస్తులకు విశేష సౌలభ్యము
వివరములకు నేడే వ్రాయండి.

చూసుకున్నారు. ఏవో ప్రాతతలపులు తలుపులు విచ్చుకున్నై మనస్సుల్లో.

'మళ్ళీ కలుసుకుందాం.' అని చేతులు కలిపి ఒక్కమాటు చక్రి చేతుల్లోకి మారిన పసిపిల్లబుగ్గ చిటిమి ధర్మారావు వెనక్కు మళ్ళాడు.

రైలు వచ్చి ఆగింది. కాంతారావుని గుర్తుపట్టగలనా? అని ధర్మారావు అనుమానం. సరే! అనుకుని టికట్లగేటువద్ద నిలుచుని వచ్చే పొయ్యే ప్రయాణీకులను పరిశీలిస్తున్నాడు. 'బాబాయ్.' అని పిలుపు వినపడింది.

ధర్మారావు వెనక్కు తిరిగి చూశాడు.

కాంతారావు నవ్వుతున్నాడు. భారీ ఎత్తైన కుర్రాడు. కళ్లు పెద్దవి. ముఖం గుండ్రంగా వుంది. నుదురు విశాలంగా వుంది. పైన కొద్దిగా వంగిన మెత్తని పట్టుకుచ్చులాంటి జుట్టుకేసి చూసి 'ఎంతవాడివయ్యావురా! పద యింటికి.' అన్నాడు. ధర్మారావు అతడి చేతిలోని సంచీ ఓటి. పుచ్చుకున్నాడు. ఇవతల నడుస్తూ 'ఇంటి దగ్గరంతా కులాసా. అత్తయ్య తగూలాడకుండా వుంటోందా?'

అన్నింటికి 'వూఁ' అంటూ ఆ కుర్రాడు బరువైన ట్రంకుపెట్టెని మోసుకొస్తున్నాడు.

బయట ఎండ తీక్ష్ణంగా నారికేళపాకాన నడిచిన కవిత్వంలా అల్లుకుపోతోంది. సామాను రిక్షాలో వేసి యిద్దరూ నడక సాగించారు. కాంతారావు నీరికావి చొక్కా తొడుక్కున్నాడు. రైలుబోగ్గుమసి ప్రయాణంవలన కట్టుకున్న పైజమా నల్లబడిపోయింది. తలకాయ చెదిరి జుట్టంతా రేగి నానాచిరాకుగాను వుంది మనస్సు.

ధర్మారావు బయట నడుస్తూన్నంతసేపూ కాంతారావు భుజంమీద చేయివేసి మాట్లాడుతూనే వున్నాడు. కాంతారావు రోడ్లమీది సినీమాపోస్టర్లను దొంగతనంగా చూసి కలిగిన సందేహాలను మనస్సులో కప్పిపెట్టుతున్నాడు. కాని బాబయ్యను అడగ సాహసించటంలేదు.

చివరకు ధర్మారావు అన్నాడు 'ఏంరా చంటీ సోడా త్రాగుతావా? కాఫీ త్రాగుదామా? అని.

కాంతారావు 'ఇంటి కెళ్లి మజ్జిగ త్రాగుతేగాని దాహం తీరదు. బాబయ్యా' అని విముఖత చూపాడు. [సశేషం]



నార్వే రాజధాని అస్లో నగరం స్థాపించబడి యిప్పటికి 9 శతాబ్దాలైంది. ఆ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఎడిన్‌బర్గ్ నగరం తరఫున మతాధికారి సర్ ఆండ్రూ ముర్రే అస్లో పురపాలక సంఘాధ్యక్షునకు ఒక రజితమందసాన్ని బహూకరించారు. ఈ సందర్భంలో ప్రసంగించుతూ ఆయన గత యుద్ధతరుణంలో ౮ వేల మంది స్కాట్‌లాండ్ యువతులు నార్వే యువకులను వివాహం చేసుకున్నట్లు వెల్లడించారు.

# నక్షత్రకుని దర్పము

(29-వ పేజీ తరువాయి)

సంగతి చెప్పాడు నక్షత్రకుడు.

అప్పుడు విశ్వామిత్రుడు కోపగించి, "ఎప్పుడూ అబద్ధాలు ఆడకు" అని జ్ఞానోపదేశంచేశాడు నక్షత్రకునికి.

నక్షత్రకుడు తన భారం తీరిపోయిందని సంతోషించాడు. కాని అప్పుడైనా అబద్ధాలు మానలేదు.

హరిశ్చంద్రమహారాజుతో వెళ్లేటప్పుడు తిండే తినలేదని, కాళ్లు బొబ్బలెక్కేటట్లు భీకరారణ్యాలలో నుండి నడచిపోయానని అబద్ధాలు చెప్పాడు!

హరిశ్చంద్రమహారాజు అన్నివిధాలా కష్టాలపాలై తిరిగి తన రాజ్యాన్నిసంపాదించి వచ్చేసరికి, ఈ నక్షత్రకునికి గుండెలు కొట్టుకోవటము ప్రారంభించింది — ఏం చేస్తాడో అని. కాని హరిశ్చంద్ర మహారాజు నక్షత్రకుని పిలిచి గౌరవించిబహుమానం యిచ్చి పంపాడు. పాపం నక్షత్రకుడు చాలా సిగ్గుపడ్డాడు......


శ్రీ మద్భగవద్గీత

వ్యాఖ్యాత: శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు.
పంచమ ముద్రణము : వెల రూ 4-0-0
(ప్యాకింగు, పోస్టేజి రూ 0-9-0)
ఆంధ్ర గ్రంథమాల,
తపాలాపెట్టె 212, మద్రాసు.

కథానిక:

# "కాంతాకనకాలు"

(గతసంచిక తరువాయి)

**శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ**

జీవజంతువులు సకల ప్రాణుల యొక్క చలనం స్తంభించిపోయిన ఆ ఒంటి గంటసమయాన నాలుగురోడ్ల కూడలిలో ఒక జట్కావాడు బండి లోపలి ఆడవాళ్లతో పేచీలు పెడ్తున్నాడు.

"అంత యిల్లెక్కడో తెలియనిదానివి ఎందు కెక్కావమ్మా బండి?" అంటూండగా అందులోని విధవరాలు 'మా చక్రధరరావుకి వూరినిండా ఎరుగున్నవాళ్లేగదా, ఎక్కడ దిగినా చెప్పకపోతారా అని వచ్చాం నాయనా. మా అల్లుడు చాలా పలుకుబడి గల మనిషి. ఈ చుట్టుపట్లలో ఎవర్నడిగినా చెబుతారు.' అని ఆవిడ బండిలోంచి అల్లుడి గొప్పతనమంతా వెళ్లబోసుకుంది. "చాల్లేవమ్మా ఈ ఎండలో వీధులన్నీ తిప్పేటప్పటికి గుర్రం చచ్చిపోతుంది. అంత పలుకుబడి గల పెద్ద మనిషి స్టేషను కెవర్నన్నా పంపకపోయాడా? ఉత్తరం ముక్క రాయక్కర్లేదుటమ్మా" అని వాడు శల్యుడికిమల్లే ప్రారంభించాడు. బండిలో ఓ పాతట్రంకు పెట్టె రెండు వూరగాయజాడీలు, ఒక పెద్ద మూట, మరచెంబు, ఓ విసనకర్ర తప్ప సామాగ్రి ఎక్కువ లేదు.

ఆ విధవరాలేగాకుండా లోపల పదహారేళ్ల చిన్నది కూడా కూర్చొనివుంది. ఆ అమ్మాయిముఖం ఎర్రగా కందిపోయి గాడ్పులకు పెదవుల తడి యారి జొట్టూ కాగిపోవటంవల్ల చూడ్డానికి వడిలిపోయిన తామరతూడుల్లా వుంది.

ఆ విధవరాలు మళ్లీ నసుగుతూ 'అమ్మాయీ ఏం చేద్దామే బావగారి యిల్లు సరిగ్గా తెలుసుకోకపోతిమి. ఈ బండి అబ్బాయి వూరికే సణుగుతున్నాడు.' అని అంది. లోపల కూర్చున్న ఆ అమ్మాయి మాట్లాడకుండా బయట దూరాన్న వంతెన మీద ఎండవేడికి కరుగుతున్న రోడ్డుమీది తారులో మిలమిలలాడ్తూన్న సూర్యకిరణాలను చూసి ఆనందిస్తోంది.

'దిగండమ్మా దిగండి. ఆ చెట్టునీడను సామాను దింపుతాను, ఏం మనుషులమ్మా- యిల్లూ వాకిలీ తెల్సుకోకుండా తీసికెళ్ళమని బండి ఎక్కితే బండికి మీ అల్లుడిగారి వైనమంతా తెలుస్తుందా?'

అని సామాను ఒక్కటొక్కటే దింపి చెట్టుక్రింద పడేశాడు. విధవరాలు రొంటినున్న చిన్నమూటలోంచి మువ్వావులా తీసి వాడిచేతిలో వుంచుతూ - 'రావే కనకం, కాస్సేపు యిక్కడ నిల్చుని ఎట్లాగన్నా తెలుసుకుందుకు ప్రయత్నిద్దాం.'

ఆ అమ్మాయీ ఆవిడా ఆ మిటమిటలాడే యెండలో దిక్కులు చూస్తూ ఆ చెట్టునీడను నిలుచుండిపోయారు. తల్లీ కూతుళ్లు కాస్సేపు ఒకరిముఖం కేసి ఒకరు చూసుకున్నారు. నలిగిన కాగితముక్కలా వుంది ఆ అమ్మాయిముఖం. ఎవ్వరూ రోడ్డు మీద నడువ సాహసించటం లేదు.

రైలుప్రయాణీకులు యిందాకనే పల్చబడిపోయారు. మామూలుగా రోడ్డుమీద వేరుశనక్కాయ లమ్ముకునే ముసలమ్మలూ అక్కడక్కడ పళ్లు అమ్ముకునే చిల్లర వ్యాపారస్తులుకూడా యిప్పుడు మధ్యాహ్నంపూట బేరాలు ఎత్తేశారు.

'అమ్మ దాహ మవుతున్నదే.' అన్నది కనకం. ఆ విధవరాలు మంచినీళ్లు మరచెంబులోనుంచి గ్లాసులోకి వంచి ఆమెకు నోటిదాకా అందిచ్చింది. ఆ విధవరాలు దారివెంట ఎవరన్నా వస్తారా, తమ అల్లుడి వైనం బయట పడ్తాని కని ఆశతో ఎండ తిరగటంకోసం ఎదురు చూస్తోంది. ఆ అమ్మాయి నిశ్శబ్దంగా ఏ మాలోచిస్తున్నదో ఆలోచించుకుంటూ పెట్టెమీద చెట్టునీడను కూర్చున్నది నిశ్చింతగా.

నాలుగున్న రయేవరకూ నిర్మానుష్యమైవున్న వీధులన్నీ తిరిగి మేలుకున్నై. సైకిళ్లు రిక్షాలు బస్సులు రోడ్లను ఆక్రమించుకోగా కుర్రవాళ్లు, ఆఫీసుమనుష్యులు తిరిగి ఒక చోటనుంచి మరొకచోటకు పయనమై పోతున్నారు. సరిగా యిదే సమయానికి కాంతారావు స్నానంచేసి భోజనం పూర్తిగానిచ్చి ఓ నిద్రతీసి కాస్త మంచిదుస్తులు చిల్లరడబ్బులు జేబులో వేసుకుని బజారులోకి వచ్చి అన్నివీధులూ ఎరిగివున్న పరిచయస్థుడికిమల్లే దర్జాగా నడక సాగించాడు. నిజానికి పట్నవాసపు కుర్రవాళ్లెవళ్లూ ఆ వేళలో విలాసార్థం వాహ్యాళికి బయలుదేరరు. కాంతారావు బయలుదేరా డంటే అతనికి ఒంట్లో పట్నవాసపు కుర్రవాళ్లకంటే ఎక్కువ ఓపిక శక్తి వుందిగనుక. కాంతారావు బయలుదేరా డన్నమాటేగాని అతనికి రోడ్డుమీద ఎక్కువమంది జనం కనుపించకపోయ్యేసరికి నిరుత్సాహ మేసింది. అసలు ముఖ్యంగా వచ్చింది ఏ హాల్లో ఏ సినిమాయో తెలుసుకుందామని - ఆపైన కాస్త అగ్నికార్యం కానిచ్చుకోవటానికి. ఒక సిగరెట్టు ముట్టించి రోడ్డుమధ్యగా మందంగా నడుస్తూ నడుస్తూ చెట్టుక్రింద కూర్చొన్న విధవరాలునీ, ఆ అమ్మాయినీ చూసి టక్కున బ్రేకు పడినట్లు ఆగి "వీళ్ల దుంపెయ్యా — వీళ్లు యిక్కడెందుకు కూర్చున్నారు? ఏమో ఏ బస్సుకోసమో ...కనకం మొగు డీ వూళ్లో ఏదన్నా వుద్యోగం చేస్తున్నాడేమో —" అనుకుని తన కెందుకనే నిర్ణయంతో మరీ విలాసంగా పొగ పీలుస్తూ రోడ్డుమీద నడక సాగించాడు.

అసలు కాంతారావుది చాలా సున్నితమైన హృదయం. ఎరిగివున్న స్వగ్రామస్థుల్నీ పలకరించేవాడే. పలకరించకపోవటానికి గల ప్రబలకారణ మేమిటంటే యిప్పుడా చెట్టుక్రింద కూర్చున్న విధవరాలు ఆ కనకాన్ని తన కివ్వటానికి నిరాకరించింది. ఏ కారణంవల్ల—? ఫోర్తు ఫారం తప్పాడని, చదువు లేదని, సరిగ్గా

అదే సమయానికి స్కూలుఫైనలు ప్యాసయిన సంబంధ మొకటి వచ్చింది. ఆ పిల్లనట్లా యివ్వటం జరిగింది. కనుక దర్జాగా భయం లేకుండా సిగరెట్టు కాలుస్తూ రోడ్డుమీద వాళ్ల కేసి చూడకుండా తిన్నగా ముక్కుకు సూటిగా నడవ నారంభించాడు.

కాని కనకం వున్నట్లుండి కాంతారావుని గుర్తుపట్టింది. కనకానికి కాంతం ఎరిగున్న బాల్యస్నేహితుడే. ఆ పిల్లకు ప్రాణం లేచివచ్చినట్లనిపించిందో ఏమో— పెట్టెనుంచి ముందు లేచి – కనకం రోడ్డు అంచులదాకా నడిచివచ్చి "కాంతం. కాంతం." అని వినపడేలా కేక వేసింది.

కాంతారావుకి హృదయస్పందనం ఆగిపోయింది. కాని కాళ్లు నడుస్తున్నాయి. మనస్సు నిర్మొహమాటంగా "వెనక్కు తిరక్కు. నీకు సిగ్గులేదూ – చదువు లేదనీ కుంకవని నిన్ను ఆ పిల్ల చేసుకోలేదు. ఇప్పుడు పలకరిస్తే తగుదునమ్మా అని వెళ్లి వింటావా? ఛీ!" అని ఉద్బోధిస్తోంది.

కాంతారావు ఒక్కమాటు తనకేసి చూసుకున్నాడు. ఇప్పుడు తన కేమి లోటు. నిజంగా ఆ కనకం మొగుడు తనిప్పుడో గుద్దు గుద్దితే ఆగగలడా? వెళ్లి నీ మొగుణ్ని నాగులు వాయిస్తాను – ఎదురుతిరిగి నన్ను కొట్టగలడూ అని అడుగుదా మనిపించింది.

మళ్లీ వెనకనుంచి – 'కాంతం – కాంతం' అని కనకం కేక వినిపించింది. ఏమైనా సరే వెనక్కు తిరగను – 'నాతో నీ కేమిటి పని' అందా మనుకున్నాడు. కాని నడకమాత్రం మందగించింది.

ఈ పట్టు కనకం రోడ్డుమీద గబగబా నాలుగు అంగలు వేసి కాంతాని కెదురుగా వచ్చి 'నిన్నే పిలుస్తూంట కాంతం– ఒక్కమాటు యిల్లా వచ్చి వెళ్లిపో...' అంది.

కాంతారావు కొంచెం దురుసుగా 'ఏమిటి పని?' అని హేళనగా నవ్వాడు.

కనకం చాలా చిన్నపుచ్చుకున్నదై 'నీ కుపకారం చెయ్యాలని వుంటే ఒక్కమాటు నా వెంట వచ్చి నేం చెప్పేది విను. లేకపోతే నీ యిష్టం...అని జాలిగా చూసింది.

కాంతారావు 'ఉపకారమా' అని మెల్లగా 'పద వస్తున్నా' నంటూ కనకం వెనక్కాల చెట్టుదాకా నడిచాడు. ఆ విధవరాలు కనకం వెంట వచ్చిన యువకుణ్ణి మొదట్లో గుర్తించలేదు.

కాస్త సిగ్గుతో కొంతయిష్టతతో "అమ్మా– కాంతం వచ్చాడే. కనుక్కో బావగారి యిల్లు తెలుసునేమో, అంది. విధవరాలు చాలా ఖిన్నురాలై 'ఏం నాయినా కులాసాగా వుంటున్నావా. ఇప్పు డిక్కడేం చేస్తున్నావు? అంది. కాంతారావు సగర్వంగా–

'స్కూలుఫైనలు చదువుతున్నాను.' అని రొమ్ము విరిచాడు. కనకాని కెందుకో పెదవుల చివరదాకా వచ్చిన నవ్వు లోపల్నే అణిగిపోయింది.

"మా అల్లుడు చక్రధరరావు నెరుగుదువూ? అతని యిల్లెక్కడ? మధ్యాహ్నం ఒంటిగంటనుంచి తెలియక సతమత మవుతున్నాం" అంది విధవావిడ.

'నేనూ ఒంటిగంటబండికే వచ్చాను. నాకు మీ అల్లు డెవరో ఎట్లా తెలుస్తుంది? ఇంతకీ ఏ అల్లుడు? కనకానికీ షాకు బాగా తగిలింది. విధవరాలు మనస్సులో యీ గుప్తాఘాతానికి మొద లెక్కడో వూహించుకున్నదై నా విధిలేక–

'మా రుక్మిణి నెరగవూ–దాని మొగుడు చక్రి అనికూడా అంటారు.

'మరి మీరు బయల్దేరేముందు ఉత్తరం వ్రాసుకోలే–'

'లేదు నాయనా–ఇక్కడ్నుంచి వచ్చే ఆసామీ చేత మా అమ్మాయి కబురు చేసింది. వంట్లో సుస్తీగా వుందని. ఆ మట్టాన బయల్దేరి వచ్చాం ఆలోచించుగోకుండా'

ఆవిడకంఠధ్వనిలో గాద్గదికత కూడా వచ్చింది. కాంతారావుమనస్సు యిక అట్టే ఎక్కువకాలం గడ్డకట్టుకొని వుండలేకపోయింది.

'మా యింటికి వెళ్లిపోదాం రండి. సాయంత్రం మా బాబయ్య వస్తాడు. బహుశా అతడు మీ అల్లుడివిలాసం చెప్పగలడను కుంటా. అన్నదాని కా విధవావిడ,

'ధర్మారావా–అతనికి తెలిసేవుంటుంది. అంది.

కాంతారావు కుదిర్చిన బండిలో వారు ముగ్గురూ ధర్మారావుయింటికి బయల్దేరారు. కనకంకళ్లలో నీళ్లు తిరిగినై.

౪

మన కెప్పు డెవరితోటి అవసరం వస్తుందో ఎవరి సహాయం అత్యవసర మవుతుందో చెప్పటం కష్టం. మనదృష్టిలో అసమర్థులు అత్యల్పులు కించిద్జ్ఞులై కనపడే వారితోకూడా ఎప్పుడో విధివశాన ఏదో పని గడవవలసిన పరిస్థితులు రావచ్చు. అందుకని ఎవర్నీ నిర్లక్ష్యంగా చూడటంగాని కించపరచటంగాని అవమానించటంగాని జరగకుండా చూసుకోవాలి. అలా లేకపోతే కిల్లీడు కాణదారుడుకూడా మనకు ఋణదాత అయే పరిస్థితి చాలా సహజంగా ఏర్పడవచ్చు.

అసలీ సృష్టిలో అల్పుడు అధికుడు అని ఎవరున్నారు? అల్పజ్ఞత ఆధిక్యతలు ఏ సూత్రాలమీద ఆధారపడి నిర్ణయించబడతాయి? కాంతారావుకు పిల్ల నివ్వమని భీష్మించుకు కూర్చుని పంతగించిన విధవరాలు కీ కానిచోట యిప్పుడు ఎవరు దిక్కయ్యారు? ఎక్కడి రంగాపురం! ఎక్కడి పట్నం? కూతురుకు జబ్బుగా వున్నదని చూడవస్తే యిల్లు తెలియకపోతే కాంతారావే గతయ్యాడు.

ధర్మారావింటికి రాంగానే యిల్లంతా విలవిల లాడుతోంట. క్రొత్తమట్టా లెవరా? అని ఆలోచిస్తూండగా ఆ పెద్దామే పలకరించింది. 'బాబూ కులాసాగా వున్నావా!' అని. ధర్మారావుకు చాలా ఆశ్చర్యమే వేసింది.

"మీ రా ... మీరా ... ఏమి టిల్లా వచ్చారు?"

పాతకాలపునాటి కథ తెరమీద వెనక్కు నడచివచ్చి మనఃఫలకంమీద చిందులు తొక్కసాగింది. రంగాపురంలో ఎత్తరుగుల పెద్దమండువాలోగిట్లో ధర్మారావు శూర్పణఖతో చింతగింజలు, తొక్కుడుబిళ్ల లాటాట లాడిన రోజులు కళ్లకు కట్టినట్లు ఎదుట తోచ్చాసాగాయి. శూర్పణఖ – ఎంత చమత్కారమైన పేరు. ధర్మారావుని తాడాటలో పంతాడుతో బలంగా మొత్తింది. అప్పు డేం చేశాడు. తొక్కుడు బిళ్ల పెంకులు సూటిగా ఆ పిల్లముఖంమీదకు విసరటం, సరిగ్గా దాని ముక్కు చిటికి నెత్తురు కారటం. అప్పట్నుంచి స్నేహితు

(33-వ పేజీ చూడుడు)


నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నిశ్శక్త నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును కాంతిని వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 10 అ.

పి. సి. ఏ. & కంపెని.

పెరిదేపి–నెల్లూరు జిల్లా.

# "కాంతాకనకాలు"

(10-వ పేజీ తరువాయి)

లంతా బామ్మగారమ్మాయిని శూర్పణఖని పిలిచేవారు.

ధర్మారావు నవ్వుతూ 'శూర్పణఖ కులాసాగా వుందా? ఎక్కడిప్పుడు. దాని మొగుడికి వుద్యోగం? శనసలా చాయలకు రావటమే మానేశాగా.' అని గుక్క తిప్పుగోకుండా అన్నాడు. బామ్మగారు చెప్పింది. 'చక్రధరరావు కిచ్చాం మా అమ్మాయిని. ఈ వూరే. దాని మొగుడు కమర్షియల్ టాక్సు ఆఫీసులో...'

ధర్మారావు 'చక్రధరరావా- వాడేనా- వాడూ నా క్లాసుమేటు. "అరె రుక్మిణిని యిందాకే నేను చూచానే- వాడే నాకు చంటిపిల్లను తెచ్చి చూపించాడు. అయితే మీ అమ్మాయికి సుస్తీగా వుందటగా. మద్రాసు తీసుకెళ్తున్నానన్నాడు. వెళ్లిపోయారే-'

ధర్మారావు వాక్యాలను కలగాపులగంగా అస్పష్టంగా వుచ్చరించాడు.

బామ్మగారు తెల్లబోయింది.

'మద్రాసు వెళ్లాడా. ఇట్లా వెళ్తున్నానని జాబేనా! వ్రాశాడు గాడు. చూశాగా... విన్నావుటే కనకం, మీ బావ మద్రాసు తీసుగెళ్లాట్ట' అంది, గుమ్మంలో నుంచుని ధర్మారావు కుమారుడ్ని చంక నిరికించుకున్న కనకంకి వినిపించేట్టు.

'అదేమిటే అమ్మా! ఉత్తరంముక్కైనా వ్రాశాడు గాడు. మన మింత అవస్థా పడి యిల్లు దొరక్క నానాయాతనలూ పడుతూ యీ వూరు చేరుకుంటే-'

ధర్మారావు కనకాన్ని గుర్తుపట్టి 'నువ్వెంతదానివయ్యావే! అప్పుడింత దానివి.' అంటూ నవ్వాడు.

చివరకు రాత్రి కిక్కడ గడిపి ఉదయాన్న బయల్దేరి రంగాపురమే వెళ్లిపోవటానికి నిర్ణయించుకున్నారు. కస్తూరి చకచకలాడింది వంట చేయటంలో. కాంతారావు బామ్మగారు కనకం ధర్మారావు-అంతా ఒక్కసారే ఏకపంక్తిని భోజనాలు పూర్తిచేసి దొడ్లో ప్రక్కలు వేసుకుని కబుర్లు సాగించారు. ఈలోగా కస్తూరి భోజనం పూర్తిచేసుకుని దొడ్లోకి వచ్చి భర్త కెదురుగ్గా కనకం ప్రక్కన కూర్చుంది.

కాంతారావు మూల నులకమంచం పరుచుకుని మేనత్త శేషమ్మగారికి కబుర్లు చెబుతున్నాడు. ధర్మారావు ఆకాశానికేసి చూసి లేచి నిలబడ్డాడు. మళ్లీ యథాతథంగా కాళ్లు చెప్పులజోళ్లకు, చేయి ఉత్తరీయం కోసం వెతుకులాడాయి.

కస్తూరి వెనక్కాలే మెల్లగా నడుస్తూ- 'రోజూ సాగిస్తే ఎల్లాగ చెప్పండి. ఇంట్లో వుండరాయె. ఈ క్రొత్తలవాటే మీ బాగు లేదు సుమండీ!' అంది దిగులుతో. 'ఏమిటే వెఱ్ఱిబాగులదానా? నువ్వే మనుకొంటున్నావు?' కస్తూరి గునుస్తూ 'మీరిల్లా రాత్రిళ్లు తిరగటం బాగులేదండీ-' అంది. ధర్మారావు బిగ్గరగా నవ్వి - 'పిచ్చి! పోయి పండుకో...' అని చీకట్లో గట్టిగా బుగ్గను సాగదీసి వెన్నుమీద చరిచి వెన్నెట్లోకి అంతర్హితుడయ్యాడు.

ఆడవాళ్లకు చాలా త్వరితంగా 'సిగరెట్లు కాఫీ కిల్లీ సోడా' యిత్యాదిబంధనాలు లేకుండా కేవలం వాగ్దేవి స్త్రీ కావటం వలన వాగుడుతో గట్టి పరిచయం సులువుగా నిమిషాలమీద ఏర్పడుతుంది క్రొత్త మనుష్యులతో.

కస్తూరికీ కనకానికీ కొద్దిగంటల మైత్రిలో- 'అక్కా, బావగార్ని ఎక్కడికమ్మా పంపించేశా' వనేటంత చనువేర్పడింది.

కస్తూరి నవ్వి వూరుకుంది. కాంతారావూ అదే ప్రశ్న వేశాడు. 'పిన్నీ బాబయ్య సినీమాకా వెళ్లింది?' అని. 'ఏమో నాయనా.' అనేసి ప్రక్కబట్టలు తెచ్చి దొడ్లో మంచాలమీద పరుస్తూ — 'కనకమ్మా నువ్వెక్కడ పడుకుంటావమ్మా' అంది యథాలాపంగా.

కనకం క్రొత్తచనువుతో 'బావగారొచ్చేదాకా నీ దగ్గిరే పరుంటానమ్మా— నాకసలు భయం ఎక్కువ.' అనేసింది. ఇద్దరూ పగలబడి నవ్వారు. నులకమంచం మీద దొర్లుతూన్న కాంతారావు చిట్టి తమ్ముడ్ని జోకొడుతూ కనకంచమత్కారానికి నవ్వకుండా ఆనందిస్తున్నాడు లోలోపల.

కస్తూరి బొగడచెట్టుక్రింద చాప పరుచుకుని పైకి నక్షత్రాలకేసి చూసి ఆలోచిస్తూ ధర్మారావునిగూర్చి ఎక్కడకు వెళ్లి వుంటాడా అని ఊహించసాగింది. వంటయింటి గడపమీద మంచినీళ్ల మరచెంబు వెన్నెట్లో ధగధగాయమానంగా మెరుస్తోంది.

అక్కడే మరో చాప పరుచుకుని బామ్మగారు గుర్రుపెట్టి నిద్రపోతోంది. ఇవతల మడతమంచంమీద భర్త కోసం వేసిన ప్రక్కమీది తెల్లటి దుప్పటే తెల్లత్రాచుమల్లె బుసలు కొడ్తోంది. ప్రక్కవారి యింట్లో ఎరువు తెచ్చిన పట్టెమంచంమీద కనకం మేనువ్రాల్చింది. పొగడచెట్టుమీద నుంచి రాలుతూన్న పువ్వుల చప్పుడువల్లనో మనస్సులోని యోచనాతరంగాల తాకిడివల్లనో కస్తూరికి నిద్ర పట్టలేదు. అదిగాక క్రింద రాళ్లు గ్రుచ్చుకోవటంవలన, చంటిపిల్లతల్లికి సుఖనిద్ర పట్టే అవకాశం మృగ్య మనిపించింది. ప్రయాణబడలికవల్లన కాంతారావుకూడా నిద్రపోయినట్లె వున్నాడు. కస్తూరిమాత్రం దొర్లుతూ యిటూఅటూ గంటసేపు గడిపేసింది. ప్రక్కలోని చంటివాడూ మేలుకొని ఏడుపు సాగించాడు. కాంతారావు లేచి 'పిన్నీ పిన్నీ' అని పిలిచాడు. కస్తూరి 'ఏం కావాలి నాయనా!' అంది.

సరిగ్గా అప్పుడే చల్లగాలి ఒక కెరటంలా వచ్చి కొద్దిగా గిజగిజలాడించింది. కాంతారావు మంచంమీద లేచి కూర్చొని 'పిన్నీ- నువ్వు నేలమీద పడుకున్నావా? అని నేలకేసి చూశాడు. గతుకులు గతుకులుగా వుంది. 'ఊ' అని కస్తూరి మూలిగింది, పిల్లవాడ్ని జోకొడ్తూ.

నువ్వీ మంచంమీద పడుకో పిన్నీ. పిల్లాడు నేలమీద రాళ్లు గుచ్చుకుంటే పడుకోలేడు. నే నా చాపమీద పడుకుంటాలే- అన్నాడు.

'వొద్దులే-నాయనా. నువ్వు ప్రయాణం చేసొచ్చావు.' అంది.

"అదేమిటి పిన్నీ. నే నేం పరాయివాడ్నా. నాకింత మర్యాదేమిటి? నువ్వసలు క్రింద పడుకోకూడదు. ఏ పురుగే నా ప్రాకితే...అసలే- వాడు ఏడుస్తున్నాడు కూడాను" కాంతారావు లేచి మంచినీళ్లు త్రాగి బొగడచెట్టునీడను నుంచున్నాడు. కస్తూరి లేచి వెళ్లి యిదివరకు కాంతారావుకు వేసిన పక్కమీద పిల్లవాడ్ని పడుకో

కుష్ఠు ★ బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స, క్యాటలాగు ఉచితం
జి. వి. రెడ్డి అండ్ కో., "భాస్కరాశ్రమము",
గోపాలపురం, తూర్పు గోదావరిజిల్లా

బెట్టి-తలగడా అందిచ్చి 'నే నిక పడుకోనా నాయనా' అంది.

'కప్పుకునేందుకేదన్నా పల్చటికండువా యిచ్చి పో పిన్నీ. చలికూడాను. అన్నాడు కాంతారావు. కస్తూరి దొడ్లో దండెన వుతికి ఆరవేసిన గ్లాస్కో వాయిలుచీర తెచ్చి యివ్వగా తలదాకా ముసుగుదన్ని కాంతారావు పడుకేశాడు.

## ౬

పాలన్నీ నేలమీద పారబోసినట్లుగా పరుచుకున్న వెన్నెట్లో బొగడచెట్టుక్రింద రాలిన బొగడపూలతావిలో కాంతారావు ఏ సుఖస్వప్నాలు కంటున్నాడో ఎవ్వరూహించగలరు? చలిగాలి తిరిగింది. రెండుమూడుసార్లు రివ్వుమంటూ వీచింది. బొగడపూలు టపటపా చప్పుడు చేసుకుంటూ రాల్తున్నాయి. ఆ వెన్నెట్లో చూడటానికి కాంతారావు గ్లాస్కో పువ్వుల వాయిలుచీర ముసుగులో అచ్చంగా పవిట ముఖందాకా కప్పుకుని నిద్రపోతున్న అందమైన అమ్మాయిలా భ్రాంతికలిగించేలా గున్నాడు.

కస్తూరికూడా నిద్రపోయింది. బామ్మగారి గుర్రు గట్టిగా వినిపిస్తోంది. కనకం మంచంమీద ఓ నిద్ర తీసి బద్ధకంగా లేచి కూర్చొని మంచినీళ్లు ఎక్కడ వున్నవా అని నాలుగుమూలలూ చూసి మరచెంబు దగ్గరకు వెళ్లి గుక్కెడు నీళ్లు త్రాగి జోగుతూ మంచంమీద వాలింది. కాని అప్పటికే చలిగాలి తిరగటంవలన పక్క దుప్పటి లాగి కప్పుకుందామనుకుంటె కాని అది పట్టె బొంతికావటంవలన దుప్పటి చిక్కలేదు. 'అక్కయ్య నిద్ర పట్టేం లేదేమిటి?' అని బొగడచెట్టునీడను వాయిలు చీర చుట్టుకున్న మానవాకారాన్ని ప్రశ్నించింది. సమాధానం రాలేదు, 'నిద్రా-' అంటూ లేచి వెళ్లి చాపమీద యిదివరకు కస్తూరి పడుకున్న చోట కూర్చుని చెట్టునుండి రాలిన బొగడపూలన్నీ దోసెటితో ఎత్తి- 'ఎంత మంచిచోటు చూసుకున్నావమ్మ-యింత కమ్మటి వాసనేస్తూంటే హాయిగా వొత్తిగిలి నిద్రపోతున్నావా?' అంటూ వాయిలుచీర కట్టుకున్నట్లు కనపడుతున్న మానవాకారాన్ని చేతితో పొడుస్తూ 'కొంచెం ప్రక్కకు పొత్తిగిలు. నాకక్కడ చలిగా వుంది.' అంటూ కాంతారావు నానుకుని ఆ చాపమీద ప్రక్కనే పడుకుని ఒకచేయి కాంతారావుమీద వాలిన బొగడపూలేరుతూ కళ్ళు మూసుకుంది. మరో అర్ధగంట సాగేసరికి కాంతారావుకు తనప్రక్క నెవరో వచ్చి పడుకున్నట్లు అనుమానం తట్టింది. బాబయ్యేమోనని ప్రక్కకు పొత్తిగిలి తన తలక్రింద నున్న దిండు ఎత్తి కనకంతలక్రింద కుదుపుంచబోయాడు. కాంతారావు బొటనవ్రేలు కనకం జడపాయలో యిరుక్కుపోగా ముఖంమీది ముసుగొత్తిగించుకొని చూచాడు. అతనిగుండె గబగబా కొట్టుకోసాగింది. బాబయ్య కాదు. పల్లకాదూ కాదు. ఇదేమిటి కనక మిట్లా వచ్చి పడుకుంది! కాంతారావు లేపుదామనుకున్నాడు. కనకం అని వుచ్చరించబోతే నాలుక పిడచగట్టుకుని నోట మాట పెగిలి రాలేదు. వెంటనే తలమీదకు వాయిలుచీర ముసుగు బాగా లాక్కుని ఆ అమ్మాయిని ముట్టుగోకుండా ప్రక్కకు వొత్తిగిలి ముడిచిపెట్టుకుని భయపడుతూ పరున్నాడు. తిరిగి చలిగాలి రివ్వుమంటూ వీచింది. కాంతారావు బొగడపూలు మీదిమీదికి రాల్తున్నాయి. వాయిలుచీర వుల్లిపొరముసుగులోంచి ఆకాశాన్ని పరికించాడు. అంతా చాందినీ పూసినట్లు గులాబులు పాదరసపు బుడ్లు కట్టినట్టుగా నక్షత్రాలు చంద్రుడూ మిలమిల లాడుతున్నాయి. గట్టిగా పెదిమ కొరుక్కుని భయాన్ని సిగ్గుని దూరంగా నెట్టి ముసుగు తొలిగించి తల పెనక్కుత్రిప్పి కనకంముఖం కేసి చూశాడు. గట్టిగా రెండుకళ్లూ మూసుగుని తెరిచి మరీ చూశాడు కలేమో అన్న భ్రాంతితో.

## ౭

"కాదుసుమా కల కాదుసుమా" అనిపించింది వెంటనే. పెదిమలు బిగబట్టి అట్లా ఆమెముఖంలోకి చూస్తూ ఆమెకేసే తిరిగి పడుకున్నాడు.

దూరాన నల్లటిమబ్బుతెరలో చిక్కుకుపోయాడు చందమామ. పావుగంట పదినిముషాలదాకా ఆ నల్లటి మబ్బులోనుంచి రేరాజూ రాడు-రేయెండా కాయదు. కాంతారావు తనచేత్తో మృదువుగా కనకంశిరో జాల్నిమురిపెంగా తాకాడు.

పాప మాకిల్ల నిద్రపోతూ నేవ్వున్నది. కాని కాంతారావుకు నిద్రపట్టలేదు.

చిన్నపిల్లవాడిచేతిలో రూపాయివుంచగా ఎట్లా ఖర్చుచెయ్యాలో తెలీక తికమకలు పడ్డట్లు-యింక ఆ అమ్మాయిని లేపి 'ఇదేమిటే కనకం-వెళ్లి నీ పక్కమీద పడుకో-' అని చెప్పాలో మెదలకుండా వూరుకోవాలా లేక తను లేచి అన్నగారి మంచంమీదకు వెళ్ళి పడుకోవాలో ఏది చెయ్యాలో బోధపడలేదు.

కోర్కెలు ముసురుకవస్తున్నాయి. కనకంముఖంలోకి చూశాడు. ఆమెనిద్రలో ఏ స్వప్నంలో విహరిస్తున్నదో ఏమో పెదవులు మెదల్తున్నాయి. చిరునవ్వురేఖ ఉదయిస్తున్నది.

ఆమెముఖావలోకనంలో మగ్నమైన అతని కళ్లమీదకు కునుకు వాగురల్లే వస్తోంది. ఆమె కొద్దిగా కదిలింది. చందమామవెలుగు పూర్తిగా ఇప్పుడు ఆమెముఖంమీద ప్రసారిత మాతోంది. సుషుప్తిలో ఆమెకే సందేశమందిందో ఇంతలోకే ఆమె హటాత్తుగా కళ్లు విచ్చింది. ఎవరో ఆమెప్రక్కనున్నట్లు ఆమెకు తోచింది. నిజంగా ఆమె కనకం కాబట్టి భయపడి అమ్మ బాబోయ్ అని గొంతకుండా మెల్లగా లేచి కూచొని పరికించింది.

కాంతారావుని గుర్తుపట్టలేదు. కాంతారావు నవ్వుతూ 'నువ్వు నాదగ్గర కెందుకొచ్చావు,' ఇంత దొంగవేషమా- 'సన్నగా పసపసల భాషలో అన్నాడు.

కనకం- 'ఎవరూ?' అంది పెదిమలను వంకరదీస్తూ.

'నేను కాంతారావుని- నువ్వు నా దగ్గర కొచ్చావెందుకు?' కనకం అమాంతం లేచి నిలబడింది. నెమ్మదిగానే, 'ఇదేమిటి ఇక్కడ కస్తూరికదూ ప్రక్క వేసుగున్నది?' అంది నమ్మలేకుండా. 'కాగుమా పిన్ని నా మంచంమీద పడుకోమని నేను స్వార్థత్యాగం చేశాను.'

'మరి నువ్వీ చీర ఎందుకు కప్పుకున్నావు?'

'ఈ చీరా- నాకు చలి వేస్తే మా పిన్ని యిచ్చింది.'

మరి వాళ్లిద్దరూ మాట్లాడలేదు. కనకం

గనోక్వాక్
అన్ని పెరటిలోకు దంతాలలోగుడిమ
[illegible]

అక్కడే కూలబడింది. బొట బొటా కన్నీరు కార్చేస్తోంది. కాంతారావు 'వెళ్లి పడుకో నీ ప్రక్కమీద' అని చాపమీద వొత్తిగిలాడు. కనకం జాలిగా అడిగింది— "శాంతం మరి నువ్వు నన్ను లేపి నా ప్రక్కమీదకు పొమ్మనకపోయావా? ఇంత వరకూ—" ముత్యాలవుమల్లే కళ్లవెంట నీళ్ళు బొటబొటా కారుతున్నాయి. 'పోట్టు. కనకం - యిది నేను అజన్మాంతం ఎవరికీ చెప్పను' అన్నాడు కాంతారావు ఆమె చేతిలో చేయి వేస్తూ.

అంతే - కనకం వెళ్లిపోయింది. ఆ రాత్రి కాంతారావూ నిద్రపోలేదు కనకమూ నిద్రపోలేదు.

ఒంటిగంటన్నర దాటాక ధర్మారావు వచ్చి కస్తూరీ అంటూ తలుపు తట్టాడు. మేలుకున్నవాళ్లిద్దరూ ఎక్కడ దొంగతనం బయటపడుతుందో అని మాట్లాడలేదు. కస్తూరి కొంతసేపటికి లేచి వెళ్లి తలుపు తీసింది. ధర్మారావు వచ్చి మంచం మీద వ్రాలాడు. కస్తూరి మంచినీళ్లు యిచ్చాక త్రాగాడు. కస్తూరి పడుకోలేదు. కాళ్లకాటి దిక్కున కూర్చుని పాదాలమీద తలకాయ మోపి ఏడుస్తూ కూర్చుంది.

కాంతారావనుకున్నాడుగదా 'పిన్నికి ఏదో పీడకల వచ్చి భయపడివుంటుంది. బాబాయి రాగానే వొక్కదాన్నిచేసి యింత రాత్రివేళ సినీమాకు వెళ్ళకపోతే ఏమని కోపం కొద్దీ ఉడుకుమోతుతనం వచ్చిందేమో' అని. అప్పుడే కళ్లనీళ్ళు తుడుచుకుని ప్రక్క కొత్తగిలి మేలుకుని ఉన్న కనకం మనస్సులో యిట్లా వూహించింది.

'బహుశా యీయన యీవిడ తగూలాడుకున్నారు కాబోలు. పగలు భార్యాభర్తల్లా వుండి రాత్రి వైరాలు సాగించుకుంటున్నారు.' అని.

అసలు కస్తూరి మనస్సులో యిట్లా వూహించింది.

"నేను పదహారేళ్లకే వదిలిపోయాను. అదీగాక అయన్ని ఏ రంభ వలచిందో... దాన్ని వదిలిరాలేకపోతున్నారు. నా సంసారంలో నిప్పులు పోస్తున్న ఆ రాక్షసి ఎవరా?' అని. అట్లా మథనపడి చివరకు మారణాస్త్రప్రయోగం చేసింది.

ధర్మారావు లేచి కూర్చుని కాళ్ళు పెనవక్కా లాక్కుంటూ - 'కస్తూరీ!' అని తీక్షణంగా పిలిచి—

'నన్ను నిద్రపోనియ్యవూ?' అని ఆమె కళ్ళలోకి సూటిగా చూశాడు.

కస్తూరి కళ్ళనీళ్లు చెంగుతో తుడుచుకుంటూ మడతమంచంమీదనుంచి లేచిపోయింది.

ధర్మారావు రెక్క పుచ్చుకుని లాగి కస్తూరిని ప్రక్కన కూర్చోబెట్టుకుని 'ఏడుస్తున్నావా? ఎందుకు?' అన్నాడు.

'ఏదొచ్చినా యింతే—' అని ఆగి 'రాత్రిళ్లు మీరు ఎక్కడికీ వెళ్లకండీ—' అని అతని విశాలవక్షస్థలానికేసి చూసి తలవంచింది.

'వెళ్లకపోతే - ఎట్లా - వెళ్లాలి కస్తూరీ!'

'ఇంకా రహస్యమేనా?'

ధర్మారావు కొద్దిగా నవ్వి - 'మూడు కొట్లలో నేను రాత్రిళ్లు పద్దులు వ్రాస్తున్నాను. మూడు ముప్పైలు తొంభై—అదనపు రాబడి. ఇహ అప్పులన్నీ కొంతవరకు తీరుతాయ్.' వాక్యం పూర్తి కాకుండానే కస్తూరి అతనిమీద పూర్తిగా వ్రాలిపోయింది.

చాలా సహజంగా తెల్లవారింది.

అందరికన్నా ముసలమ్మగారు ముందు లేచారు.

కాంతారావు లేచీలేవటంతోటే వీధిలోకి పోయాడు. మళ్లీ ఎనిమిదిగంటలకు కాఫీ వేళకు వచ్చి వ్రాలాడు.

'మామ్మగారినీ, కనకాన్నీ బండి ఎక్కించి రారా చంటీ' అని పురమాయించాడు ధర్మారావు.

కనకం ఏమీ జరగనట్టూ అన్నీ మర్చిపోయినట్టూ లేచింది. శుభ్రంగా తెల్లటిచీర కట్టుకుని కస్తూరి బలవంతాన తురిమిన మల్లెచెండు తలలో తారుణ్యప్రశోభలు విరజిమ్ముతూండగా రైలుపెట్టెలో కిటికీదగ్గర కూర్చుని దూరాన గ్రుడ్లలో నీరు గ్రుక్కుకుంటూ నిలబడ్డ కాంతారావు నుద్దేశించి చేయి వూపింది. కాంతారావు "నన్ను మర్చిపోవుగదూ!" అని అడుగుదామనుకొన్నాడు కాని అడగలేదు.

---



హరిద్వారములోని ఈశ్వరుడు